
MB
PUBLICATIONS
మధుబాబు
ఫ్లయింగ్ హార్స్

# ఫ్లయింగ్ హార్స్

## (షాడో స్పై థ్రిల్లర్)

**రచన**

**మధుబాబు**

---

*© Author*

*© Madhu Baabu*

*This digital book is published by -*

కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.

*All rights reserved.*

*No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.*

# ఫ్లయింగ్ హార్స్

"చచ్చిపోయాను నాయనోయ్! నా తల పగిలి పోయింది దేవుడోయ్!!" అని అరుస్తూ నేలమీద చతికిల పడటానికి రెడీ అయినాడు షాడో.

"నోరు మూస్తావా?ముయ్యవా?" లాటీ కర్రను బిగించి పట్టుకొని మరో అడుగు ముందుకు వేస్తూ కరుకుగా అన్నాడు సార్జంట్ సావన్.

"ఎందుకు ముయ్యాలి? ఏం తప్పు చేశానని ముయ్యాలి?" ముక్కును ఎగబీలుస్తూ ఎదురు ప్రశ్న వేశాడు షాడో.

పళ్లు కొరుకుతూ యింకో అడుగు ముందుకు వేశాడు సార్జంట్ సావన్. విసురుగా గాలిలోకి లేచింది అతని చేతిలోని లాటీకర్ర.

అది తన తల మీద పడకముందే తలను రెండు చేతులతోను కప్పుకొని చాపచుట్టలా నేలమీద పడిపోయాడు షాడో. కాళ్ళతో నేలను బాదుతూ గావుకేకలు ప్రారంభించాడు.

చెవులు మూసుకోవాలన్న కోరికను అతి ప్రయత్నం మీద అదుముకుంటూ నిస్సహాయంగా ప్రక్కకు చూశాడు సార్జంట్ సావన్.

"మీరు కొంచెం వెనక్కి రండి సార్జంట్ సార్! వీడి అంతు నేను చూస్తాను.. ఆషా మాషీ దెబ్బలు కొడితే దారికి రాడు వీడు. తగిలేవి రెండే అయినా తల పగిలి మూడు ముక్కలు అవ్వాలి..." అంటనూ పావన్ చేతిలోని లాటని అందుకుని ముందుకు వచ్చాడు సోల్జర్ చిన్‌మిన్.

ఆ మాటలు వినటానికి కొంచెంగా శృతి తగ్గించిన షాడో, నోటీస్ కూడా యివ్వకుండా రెట్టింపు వేగంతో మొదలు పెట్టేశాడు రాగాలాపన. ఇంకా కొంచెం కన్విన్సింగ్‌గా వుండటానికి నేలమీద పొర్లిగింతలు కూడా ప్రారంభించాడు.

లాటీని పైకి ఎత్తి అతని తలకేసి గురి చూడబోతున్న సోల్జర్ చిన్‌మిన్‌కి కూడా కలిగింది చెవులు మూసుకుంటే బాగుండుననే కోరిక. కడుపులో ఎవరో చేయిపెట్టి కెలుకుతున్నట్లు, ఊపిరి స్థంభించి పోతున్నట్లు రకరకాల అనుభూతులు అతన్ని ఆవరించుకున్నాయి ఒకేసారి.

"లాభం లేదు సార్జంట్ సార్... వీడు పుట్టగానే ఆముదానికి బదులు వట్టి వస మాత్రమే ఎక్కువగా పోసేసినట్లున్నారు.. వీడి అరుపుల్ని తట్టుకోవాలంటే కాప్టన్ సార్ రావాల్సిందే! మనం చేయగలిగింది ఏమీ

లేదు!" అంటూ గబగబా వెనక్కి జరిగి చేతిలోని లాటీ కర్రను సార్జంట్ సావన్‌కి యిచ్చేశాడు.

తన అరుపులకు దెబ్బకు వాళ్ళందరూ బెదిరిపోయారని గ్రహించి పట్టరాని సంతోషంతో తనను తనే అభినందించుకున్నాడు షాడో.

ఎంతోసేపు నిలువలేదు అతని సంతోషం. పది క్షణాలు కూడా గడవక ముందే ఆ గది బయట చెలరేగిందొక కలకలం.

"సార్జంట్ సార్! కాప్టన్ కబూనీ వస్తున్నారు గెట్ రెడీ..." పరుగు పరుగున లోపలికి వస్తూ సార్జంట్ చెవిలో వూదాడు ఒక సోల్జర్.

తన ఏడుపులు పెడబొబ్బలతో సార్జంట్ ముఠాను ఏమార్చగలిగానన్న సంతోషమంతా క్షణంలో ఆవిరై పోతుండగా విపరీతమైన ఆందోళనతో కంపించి పోయాడు షాడో.

రకరకాల రాజకీయ సంక్షోభాలతో సతమతం అవుతున్నది సుమత్రా ఐలండ్... అనుమతి లేకుండా అడుగు పెట్టే ప్రతి వ్యక్తిని దేశద్రోహి క్రిందే ట్రీట్ చేస్తున్నారు మిలటరీ అధికారులు. రెండో ఆలోచన లేకుండా కాల్చి చంపుతున్నారు.

చేపలు పట్టే పడవలో ఒక అనామకుడిగా యాక్ట్ చేస్తూ ఆదేశంలో అడుగుపెట్టటానికి ప్రయత్నించాడు తను... ఖర్మ కాలి బోర్డర్స్‌ని వాచ్ చేస్తున్న సార్జంట్ సావన్ సెక్యూరిటీ స్టాఫ్‌కి దొరికిపోయాడు.

అమాయకుడిలా అగుపిస్తున్నాడు కాబట్టి తన కల్లబొల్లి ఏడుపుల్ని చూసి ఖంగారు పడ్డాడు సార్జంట్ సావన్... కర్కోటక శిఖామణి అని పేరు పొందిన కాప్టన్ కబూనీ నమ్ముతాడా? తనను ప్రాణాలతో వదులుతాడా??

షాడో ఆలోచనలు పూర్తికాక ముందే నేల అదిరేటట్లు అడుగులు వేస్తూ ఆ గదిలోకి వచ్చాడు కాప్టన్ కబూనీ.

ఏ మాత్రం ఆలస్యం చేయకుండా మోకాళ్ళ మీద లేచి వినయాతి వినయంగా చేతులు జోడించాడు షాడో. గుండెల నిండా ఊపిరి పీల్చుకొని, తన పాత రికార్డునంతా మొదటి నుంచీ అతనికి వినిపించాడు సవివరంగా.

పొడుగ్గా క్రిందికి ప్రేలాడుతున్న రొయ్య మీసాలను మెలిపెడుతూ ఓపికగా ఆలకించాడు కాప్టన్ కబూనీ. ఉన్నట్లుండి బూటు కాలిని పైకెత్తి ఫెడీమని తన్నాడు అతని గుండెలమీద.

"నీ బుడిబుడి ఏడుపుల్ని విని మోసపోవటానికి నేను వెర్రి వెధవను కాదు మిస్టర్... నువ్వు అబద్ధం చెపుతున్నావని నాకు పూర్తిగా

అర్థమైంది..." అంటూ రెండో కాలిని కూడా ఎత్తాడు యింకో తన్ను తన్నటానికి.

మొట్టమొదటి తన్నుకే ఉక్కిరి బిక్కిరి అవుతూ వెల్లికిలా పడిపోయాడు షాడో. అతని మాటల్ని వినేసరికి విపరీతమైన నీరసం ఆవరించుకుంటుండగా, చేతులు జోడించి బావురు మన్నాడు.

"అబద్ధం చెప్పటం మాయింటా వంటా లేదు కాప్టన్ సార్.. సత్య ప్రమాణకంగా నిజమే చెపుతున్నాను. బుద్ధి గడ్డి తిని మీ దేశం వైపు వచ్చాను... దయ తలిచి మీరు వదిలేస్తే, కావాలని వెతికినా కనిపించనంత దూరం పారిపోతాను... మీతోడు కాప్టన్ సార్... మీ పటాలం మీద ఒట్టు.." వెక్కి వెక్కి ఏడుస్తూ చేతులు జోడించి దీనాతి దీనంగా ప్రార్థించాడు.

మీసాల మీది చేతిని తీసేసి మొండిగా తల అడ్డం తిప్పాడు కాప్టన్ కబూనీ.

"నథింగ్ డూయింగ్ మిస్టర్... నువ్వు ఎంత గింజుకున్నా ప్రయోజనం ఏమీ వుండదు... అనుమతి లేకుండా అడుగు పెట్టటానికి ప్రయత్నించినందుకు తగిన శిక్షను నువ్వు అనుభవించి తీరాల్సిందే..."

అంటూ ఇంకో తన్ను తన్నటానికి ప్రయత్నించి, షాడో గబగబా వెనక్కి జరగటంతో మనసు మార్చుకొని వెనుతిరిగాడు.

"వీడి ముఖం చూస్తుంటేఎందుకో జాలి కలుగుతోంది కాప్టన్ సార్... పోనీ ఒక రెండు రోజులు మన సెల్స్‌లో పడేసి వుంచుదాం.. దేశ ద్రోహమే చేయటానికి వచ్చి వుంటే, వెంటనే తెలిసిపోతుంది మనకి... అలా కాని పక్షంలో-" అంటూ కాప్టన్ ముఖంలోని భావాల్ని గమనించి ఠక్కున నోరు మూసుకున్నాడు సార్జంట్ సావన్.

అప్పటికే జరుగవలసిన డామేజి జరిగిపోయింది.

తోక తొక్కిన తాచులా చివ్వున తల ఎత్తి బూటుకాలితో నేలను బలంగా తన్నాడు కాప్టన్ కబూనీ.

"ఈ బేస్‌కి ఎవరు అధికారి సార్జంట్ సావన్? నువ్వా? నేనా??"

కాప్టన్ కబూనీ కంటే రెండు అంగుళాలు ఎత్తుగా అతని కంటే రెండింతలు దృఢంగానే వుంటాడు సార్జంట్ సావన్. అయినా సరే - అతని కోపాన్ని చూసి గజగజ లాడుతూ కుంచించుకు పోయాడు.

"అయామ్ సారీ కాప్టన్ సార్... అయామ్ వెరీ వెరీ సారీ... మీరు అనుమానించటం అంటూ జరిగితే - ఆ అనుమానానికి యిక తిరుగు వుండదని తెలిసి కూడా పొరపాటున నోరు జారాను... దయ చేసి నన్ను

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=823**

* * *

**Read other books of Mr. Madhubabu @**

**http://kinige.com/kbrowse.php?via=author&id=20**